

## ఘనంగా మాగుంట రాఘవరెడ్డి జన్మదిన వేడుకలు

**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**యువనాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త మాగుంట రాఘవ రెడ్డి జన్మ దిన వేడుకలుసందర్భంగా ఒంగోలు లోని మాగుంట కార్యాలయంలో మాగుంట అభిమానుల సమక్షంలో బుధవారం కేకును కట్ చేసారు.బెజవాడ సురేష్ రెడ్డి, స్థానిక నాయకులుతాత ప్రసాద్ , బెల్లం సత్య కుప్పం రంగ సాయి , నాదెళ్ల సుధాకర్ సేన రెడ్డి, కండే శ్రీ నివాసులు , సరస్వతి విద్యాసంస్థల చైర్మన్ రమణా రెడ్డి ఆళ్ళ శ్రీనివాసులు రెడ్డి కొర్రపాటి శ్రీనివాసులు , నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్మీఅక్షరను అభినందించిన డీ.ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**అండర్ 19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇటీవల కడప జిల్లా రైల్వే కోడూరులో జరిగినటువంటి రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో కందుకూరు కు చెందినటువంటి బి.లక్ష్మీ అక్షర బంగారు పతకం సాధించి ఈనెల 14వ తేదీ నుండి 19వ తేదీ వరకు జమ్మూ కాశ్మీర్లో జరగబోవు జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక అయిందని జిల్లా కార్యదర్శి మాస్టర్ ఎస్.కె అబ్దుల్ సలాం తెలియజేశారు. ఎంపికైన క్రీడాకారిణి అక్షరను కోచ్ పి.అఖిల్ని డీఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జిల్లా అధ్యక్షులు ఉన్నం వీరాస్వామి , బి.ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు , కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు,డైరెక్టర్స్ జి.బాల భాస్కర్ ,బి.నరేంద్ర బాబు ,కార్యదర్శి అబ్దుల్ సలాం తదితరులు అభినందించారు.

## టూర్ ప్రోగ్రాం కార్యక్రమం



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి ఇంజనీరింగ్ రిటైర్మెంట్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా యూనిట్ కందుకూరు డివిజన్ కు విరమణ చేసిన వారిని సభ్యులుగా చేర్చుటకు కమిటీ వారు టూ రు ప్రోగ్రాం నిర్వహించుచు ప్రస్తుతం కందుకూరు డివిజన్ లో పదవీ విరమణ చేసిన వారిని సభ్యులుగా చేర్చుకొన్నారు .ఈ అసోసియేషన్ యొక్క ప్రధాన అజెండా రిటైర్మెంట్ అయిన ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ చేసిన రోజు ఆ ఉద్యోగికి రావలసిన మొత్తం బకాయిలు చెల్లించవలసిందిగా ప్రభుత్వానికి మనవి చేయుచున్నాము.పదవీ విరమణ ఉద్యోగికి ఏదేని సమస్యలున్నాయెడల జిల్లా కమిటీ దృష్టికి తీసుకు వచ్చిన ఎడల పరిష్కారమునకు సహకరించగలము.పదవీ విరమణ ఉద్యోగికి హెల్త్ కార్డులు ఇన్సూరెన్స్ ఇవ్వవలసిందిగా ప్రభుత్వానికి మనవి చేయుచున్నాము పదవీ విరమణ ఉద్యోగులు ఫ్యామిలీ పెన్షన్ పొందువారు లైఫ్ సర్టిఫికేట్ నిమిత్తము జనవరి 1 2026 నుండి ఫిబ్రవరి 28.2026 వరకు మాత్రమే రెన్యువల్ చేయవలసిన కోరుతున్నాము. ఈ కార్యక్రమం లో ప్రకాశం జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ రామ్ రాజ్ కుమార్, జనరల్ సెక్రటరీ పి.సుబ్రహ్మణ్యం, ట్రెజరర్ సి.ఎం. వర కుమార్ ఒంగోలు నుంచి హాజరయ్యారు. ఈ సమావేశం లోసభ్యులైన రిటైర్డ్ ఉద్యోగస్తులుమురళీ మోహన్, మాలకొండయ్య, పొనుగోటి మాలకొండయ్య,ఆగస్టీన్,అంకయ్య, ఇంటూరి మాల్యాద్రి, హస్సన్సాహెబ్,అలఫ్రెడ్,తదితరులు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ నియంత్రణ-ప్రతి పౌరుని బాధ్యత.. షేక్ కాజా నాయబ్ రసూల్ (జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు)






**పామూరు , నవంబర్ 12, క్రైం కౌంటర్** ప్లాస్టిక్ నియంత్రణ ప్రతి పౌరుని బాధ్యత అని జన విజ్ఞాన మండల అధ్యక్షుడు రిటైర్డ్ హెడ్మాస్టర్ షేక్ కాదు నాయబ్ రసూల్ అన్నారు. ముందుగా విద్యార్థుల చేత ప్లాస్టిక్ నియంత్ర అవగాహన ర్యాలీని నిర్వహించారు. అనంతరం జన విజ్ఞాన వేదిక మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం పద్మావతి గెస్ట్ హౌస్ లో "ప్లాస్టిక్ నియంత్రణ అవగాహన కార్యక్రమం" జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు, రిటైర్డ్ హెడ్మాస్టర్ షేక్ ఖాజా నాయబ్ రసూల్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా గాంధీ హాస్పిటల్ డా ఎం . శ్రీకాంత్ పాల్గొన్నారు. మరియు ఆత్మీయ అతిథులుగా క్లాత్ బ్యాగుల దాతలు మెడిక్యూర్ హాస్పిటల్ డా!! పోతురాజు శ్రీనాథ్ తండ్రి పోతురాజు వెంకటరత్నం,పామూరు 2 వ ఎంపీటీసీ, ప్రముఖ రియల్టర్ ఆకుపాటి వెంకటేష్, మరియు ప్రత్యేక అతిథులుగా జన విజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షులు షేక్ గయాజ్ భాష, రాష్ట్ర నాయకులు కొల్లా మధు, కొండమ్మ, జిల్లా అధ్యక్షులు సి. హెచ్ చిన్నాజి, జిల్లా ప్రధాన కార్యదర్శి డా కె టి సి పాపారాయుడు, పామూరు మండల నాయకులు గద్దె సుధాకర్ , యస్.వి ప్రసాద్, ఆవుల మురళి, సిద్దయ్య, మౌలాలి, స్వయం కృషి సేవా సంస్థ అధ్యక్షులు డా షేక్ నాయబ్ రసూల్, మానవతా సంస్థ అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, పర్యావరణ కార్యకర్తలు మరియు సామాజిక సేవకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వేదిక ప్రతినిధులు ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి కలిగే తీవ్ర హానిని వివరించారు. ప్లాస్టిక్ వల్ల నేల, నీరు, గాలి కాలుష్యం పెరిగి, జంతువులు మరియు మనుషుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ బాటిల్లు వాడకాన్ని తగ్గించి, కాగితం, జూట్, వస్త్ర సంచులు వాడటానికి అలవాటు పడాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, మహిళా సంఘ సభ్యులు, స్థానిక ప్రజలు "ప్లాస్టిక్ రహిత పామూరు %-% పర్యావరణ ప్రతిజ్ఞ చేశారు.

## ప్లాస్టిక్ రహిత పామూరు ను చూడాలి...

**ఆకుపాటి వెంకటేష్ (జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షుడు)**





**పామూరు , నవంబర్ 12, క్రైం కౌంటర్** ప్లాస్టిక్ రహిత పామూరు ను ప్రతి ఒక్కరు చూడాలని ,ప్లాస్టిక్ వాడకం పర్యావరణానికి హానికరమని జిల్లా ఎంపిటిసి సంఘం అధ్యక్షుడు, డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ అన్నారు. ముందుగా విద్యార్థుల చేత ప్లాస్టిక్ నియంత్ర అవగాహన ర్యాలీని నిర్వహించారు. అనంతరం జన విజ్ఞాన వేదిక మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం పద్మావతి గెస్ట్ హౌస్ లో "ప్లాస్టిక్ నియంత్రణ అవగాహన కార్యక్రమం" జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు, రిటైర్డ్ హెడ్మాస్టర్ షేక్ ఖాజా నాయబ్ రసూల్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ పాల్గొని ప్లాస్టిక్ రహిత పామూరు గా చూడాలని, ప్రతి ఒక్కరు విధిగా ప్లాస్టిక్ బాటిలను, ప్లాస్టిక్ సంచులను వాడకుండా కాగితం, జూట్, వస్త్ర సంచులను వాడాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ 25,000 రూపాయలు విలువ గల ప్లాస్టిక్ రహిత 500 ల కాటన్ క్లాత్ బ్యాగ్ లను జన విజ్ఞాన వేదిక వారికి అందజేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల జ్ఞాన విజ్ఞాన వేదిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం విద్యార్థులకు ఉద్యోగఅవకాశాలు

**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**చెన్నైలోని ప్రముఖ సంస్థ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల, కందుకూరు విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఈ రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో 30మంది విద్యార్థులు ఉద్యోగఅవకాశాలను సాధించి కళాశాలకు గౌరవం తీసుకువచ్చారు.మూడు దశల కఠినమైన ఎంపిక ప్రక్రియ అప్టిట్యూడ్ టెస్ట్, టెక్నికల్ ఇంటర్వ్యూ, మరియు హెచ్.ఆర్ రౌండ్ లలో విద్యార్థులు తమ సాంకేతిక జ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యం, ఆత్మవిశ్వాసంతో ప్రతిభ చూపారు. ఎంపికైన వారికి సంవత్సరానికి ?3 లక్షల ప్యాకేజ్ ప్రకటించగా, ఈ నియామకాన్ని సంస్థ హెచ్.ఆర్‌లు శబనేశ్ రుబేశ్ సమర్థవంతంగానిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డా. కె. విజయ్ మాట్లాడుతూ, "మా విద్యార్థులు ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. వారి విజయమే మా కళాశాల ప్రతిష్టను నిలబెట్టే బలం. ఈ ఫలితం నాణ్యమైన బోధనకు నిదర్శనం" అని తెలిపారు. ప్రిన్సిపాల్ డా. రవి కుమార్ మాట్లాడుతూ, "ఈ అద్భుత ఫలితానికి విద్యార్థుల కృషి, ఫ్యాకల్టీ మార్గదర్శకత్వం, ప్లేస్‌మెంట్ టీమ్ శ్రమ కారణం. ఇది




విద్యార్థుల కెరీర్‌లో బలమైన ఆరంభం అవుతుంది" అన్నారు. ఈ విజయవంతమైన డ్రైవ్‌ను అకాడమిక్ ఇన్‌చార్జ్ మీరవలి, డా. విక్రమ్, సహిత్య, సుమలత, భరద్వాజ్ సమన్వయం చేసి విజయవంతంగా నిర్వహించారు.

## సీఐ నీ మర్యాదపూర్వకంగా కలిసిన ఎఎంసి చైర్మన్ యారవ, బి ఎన్ సి




**పామూరు, నవంబర్ 12, క్రైం కౌంటర్** పామూరు మండల నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మాకినేని శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు , పామూరు మండల అధ్యక్షులు బొల్లా నరసింహా రావు (బి ఎన్ సి) లు మర్యాదపూర్వం కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు అంచురి వెంకటరెడ్డి, నీటి సంఘం చైర్మన్ పాలపర్తి రమణయ్య , మాజీ సర్పంచ్ సోమిశెట్టి నారాయణ , వార్డ్ నెంబర్ పిడుగు శ్రీనివాసులు , వాయునేని రాఘవ , నీటి సంఘాల , షేక్ చిన్న హజరత్ , మరియు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

